

# మన బాధలకు మూలకారణం ఏమిటి?

మన బాధలకు మూలకారణం ఏమిటి? ఈ అతి ప్రాచీన ప్రశ్న మనుషులందరినీ వేధించింది.

ఎంత తీవ్రంగా ప్రయత్నించినా చదువు గానీ, ధనం గానీ మన బాధలను తీసివేయలేకపోతున్నాయి. ఆ మాటకొస్తే మనకు బాధలొస్తున్నాయన్న అవగాహనను అవి పెంచు తున్నాయి. నిరుపేదలు, శ్రీమంతులు కూడా నేడు బాధలు పడుతున్నవారే.

ఏదో కొరత ఉందని మనలో మనకే అర్థమైపోతున్నది. మనందరం లెక్క అప్పగించవలసిన అమిత శక్తివంతుడైన దేవునితో మనకు సఖ్యత లేదు.

## అసలైన కారణం

మన బాధలు రోగ లక్షణాలు మాత్రమే. అసలైన కారణం పాపం. లేక దేవుని సంకల్పంపై తిరుగుబాటు. దేవునికీ, ఆయనకు మనపై గల సార్వభౌమాధికారానికీ వ్యతిరేకంగా మన అహం, స్వయం సంకల్పం ఎదురుతిరుగుతోంది.

హృదయంలోని పాపం మన జీవితాలలో రకరకాలుగా వివిధ మార్గాలలో ప్రభావం చూపిస్తుంటుంది. కానీ ఫలితాలు మాత్రం ఒకటే - తప్పు నిర్ణయాలవల్ల తప్పులు చేయడం. పాపం అనేది దేవుణ్ణి నొప్పింపజేయడమే కాదు, పాపికి హాని కలిగిస్తుంది. పాపం చేసేవాడు తనకే హాని కలుగజేసు కొంటాడు (సామెత 8:36). “మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును” (గలతీ 6:7) అని హెచ్చరిక ఉంది. పాపం వలన కలిగే ఫలితాలు ఇక్కడా, మరణం తరువాత ఉండబోయే జీవితంలో కూడా తప్పక ఉంటాయి.

Te-110

## మరణం దీనికి విరుగుడు కాదు

కొందరు అనుకుంటారు, మరణిస్తే సమస్యలన్నీ తీరుతాయని. కాని పాపానికి మరణం పరిష్కారం కాదు. పాపికి కలిగే దుర్గతిని అది అంతం చేయదు. ప్రకటన 21:8 ప్రకారం పశ్చాత్తాపం చెందని పాపులంతా “అగ్ని గంధకము లతో మండు గుండములో పాలుపొందుదురు, ఇది రెండవ మరణము” అని రాసి ఉంది.

మనుషులు ఇప్పుడు బాధలు పడేది పాపం మూలంగా అని మనకు తెలుసు. కాని మరణం తరువాత పాపం మూలంగా ఏమి జరుగుతుందో ఆలోచించండి. ఇహలోక ఆసక్తులు, ఉత్సాహాలు, భ్రమలు అన్నీ ముగిసిన తరువాత, పశ్చాత్తాపం చెందని పాపి ఆత్మ దేవుని న్యాయతీర్పు అనే భయానక వాస్తవాన్ని ఎదుర్కొన్నప్పుడు ఏమి జరుగుతుంది.

మనల్ని మనం రక్షించుకోలేము. మన ఆత్మకు విరోధి మనకన్నా బలవంతుడు. రాజకీయ మార్పులు, పర్యావరణ సంరక్షణ, శారీరక, మానసిక మార్పులు, లేక వైజ్ఞానిక పురోగతి ఇవేవీ పాపానికి పరిష్కారం కావు. ఆదర్శాలు, నీతి నియమాలు ఇక్కడ పనిచెయ్యవు.

## ఒకే మార్గం

మన పాపాల శిక్షను భరించడానికీ, తగిన మూల్యం చెల్లించ డానికీ నిర్దోషమైన ఒక వ్యక్తి మనకు కావాలి. “ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామము ననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్య బడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము” (అపొ.కా. 4:12).

యేసుక్రీస్తు మరణం మాత్రమే మనల్ని ముంచెత్తిన పాప ఋణాన్ని తీర్చి దేవుని క్షమాపణను తేగలదు. “ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును” (1యోహాను 1:7).

నిన్ను రక్షించాలని క్రీస్తు ఆత్రుతగా ఉన్నాడు, “నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను” (లూకా 19:10). “గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని” (యోహాను 10:10).

## ఎంపిక నీదే

పాపదోషం నుండీ, శక్తి నుండీ విముఖడవు కావాలని కోరుతున్నావా? అయితే ఇప్పుడే యేసుక్రీస్తు చెంతకు వచ్చి ఆయన వద్ద నీ పాపాలు ఒప్పుకో. నీ పాపాలు తొలగించాలని ఆయన హింసలు పొంది మరణించాడని నమ్మకం ఉంచు. “నా యొద్దకు వచ్చువారిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను” (యోహాను 6:37) అని ఆయన మాట ఇచ్చాడు. ఇప్పుడే ఆయన చెంతకు వస్తావా?

క్రైస్తవ సత్య గ్రంథశాల
ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201